ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం । 26 । మే । 2025 । పేజీలు: 6

## మహిళల సిందూరం తుడిస్తే ఏం జరుగుతుందో చూపించాం

ఆపరేషన్ సిందూర్ విజయవంతం నేపథ్యంలో పట్టణంలో బీజేపీ ర్యాలీ దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమన్నా మాజీ మంత్రి, జిల్లా అధ్యక్షులు




4

# కల్తీ పాల కేంద్రాలపై కొరవడిన నిఘా నేత్రం

- ఫుడ్ సెప్టి అధికారి పట్టించుకోరా ? వదిలేస్తారా!
- అర్ధరాత్రిలో వేల లీటర్ల ప్యాకెట్ పాలు డబ్బాల్లోకి
- ప్రొద్దున స్వచ్ఛమైన బర్రె పాలు అని బోర్డులు..
- ఆ పాలకేంద్రాలు ప్రజల పాలిట పాశ గండాలు
- పశువులు లేని పాలు ఎక్కడివి ఎలా వస్తున్నాయ్?

**ఆర్మూర్, మే 25 ఆర్ సి (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ కేంద్రంగా కొనసాగుతున్న విష కల్తీ పాల కేంద్రాలపై కొరవడిన ఫుడ్ సేఫ్టీ అధికారుల నిఘా నేత్రం ప్రజలు రోగాల రొంపిలోకి వెళ్లిన గాని పట్టించుకోరా? అసలు పాల కేంద్రాలకు మున్సిపల్ అధికారులచే ఎప్పుడైనా తనిఖీలు చేయించారా? మున్సిపల్ నుండి ఇచ్చే ట్రేడ్ లైసెన్స్ వారికి ఉన్నాయా? ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఇచ్చే సర్టిఫికెట్ ఉందా? పాలను గ్రేడింగ్ చేసే ల్యాబ్ సర్టిఫికెట్ ఉందా? క్వాలిటీ కంట్రోల్ సర్టిఫై ఉందా? వీటిని బట్టి చూస్తే ఇవేమీ లేకుండానే రోడ్లపై బోర్డులు పెట్టి స్వచ్ఛమైన బర్రె పాలు, పెరుగు నెయ్యి లభించును అని పెద్దపెద్ద కటౌట్ బోర్డింగ్ లు పెట్టి ప్రజలను ప్రలోభాలకు గురిచేసి మోసం చేసి సొమ్ము చేసుకుంటున్నారు.అర్ధరాత్రి వేళ లీటర్ల కొద్దీ ప్యాకెట్ల పాలు డబ్బాలోకి చేరుస్తున్నారు.ఎవరు కొనుగోలు చేయని ఎక్కువ సెల్లింగ్ లేని కంపెనీ పాల ప్యాకెట్లనుఇలా రాత్రి సమయంలో పాల కేంద్రాలలో డబ్బాలకు డబ్బాలు నింపి ఉదయం అమ్మేస్తున్నారు.తగినన్ని పశువులే లేని ప్రాంతం లో పాలు ఎక్కడినుండి వస్తున్నాయి ? ఆ పాల కేంద్రాలు ప్రజల పాలిట పాశ గండాలుగా మారుతున్నాయి ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకుంటేనే ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని ఇచ్చిన వారవుతారు.లేదంటే అంతే సుమ !!

మనకు తెలియకుండానే ..మిగతా 2లో



## రైతుల కన్నీళ్ల కంటే అందాల పోటీలు ముఖ్యమా?



వడ్లు నానిపోయి రైతులు ఏడుస్తుంటే పట్టదా పదవుల పాకులటకోసం ఢిల్లీ కి వెళ్తారా! అని ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

2

## ఉగ్రవాదాన్ని నక్సలిజాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తాం

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



2

# అగ్రవర్ణ పేద విద్యార్థులకు రిజర్వేషన్ ఒక వరం

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్




**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి:** ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మాణిక్ భవన్ స్కూల్ లో ప్రతిభా పురస్కారం 2025 సభ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోదీ గారు అగ్రవర్ణంలో ఉన్న పేద విద్యార్థుల ఉన్నత చదువులకు, ఉద్యోగ అవకాశాలకు ఉపయోగపడే విదంగా %జుఔ% రిజర్వేషన్ తీసుకురావడం గొప్ప చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. అగ్రవర్ణ కులాలలో పేద, మధ్యతరగతి విద్యార్థులు %జుఔ% రిజర్వేషన్ ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. విద్యార్థులు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం, ఆరోగ్యం కోసం విద్యాతోపాటు క్రీడలు, యోగ, కళా సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా రాణించాలని సూచించారు. విద్యార్థులు ఈ రోజుల్లో ఎక్కువ సెల్ ఫోన్ కు బంధీలు అవుతున్నారని దాని ద్వారా బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని అన్నారు ముఖ్యంగా తల్లి, తండ్రులు వీలైనంత వరకు పిల్లలను సెల్ ఫోన్ కు దూరంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు చిన్నప్పటినుండే మన ఆచార అలవాట్ల గురించి హిందూ ధర్మ సంస్కృతి సాంప్రదాయాలను అలవాటు చేయాలనీ సూచించారు. అనంతరం పదోతరగతి, ఇంటర్మీడియట్, ఎంసెట్ లలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులను సన్మానించి మెడల్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ధన్ పాల్ శ్రీనివాస్, ఇంగు ప్రసాద్, రవీందర్, భోజ రాజు, చిరంజీవ రాజు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా జరిగిన గ్రామ పాలన అధికారుల ఎంపిక పరీక్ష

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 25.** ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గ్రామ పాలన అధికారుల స్క్రీనింగ్ టెస్ట్ ను నిర్వహించడం జరిగింది. ఈ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ పరీక్షలో 401 మంది అభ్యర్థులకు గాను 377 మంది హాజరయ్యారని, 24 మంది ఆబ్సెంట్ అయ్యారని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

## రెండో పెండ్లి చేసుకుంటానన్న తండ్రిని గొడ్డలితో కొట్టి చంపిన కొడుకు



**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి మే 25** లింగంపేట్ మండలం అయ్యపల్లిలో దేవసూత్ పకీర (45)ను కొడుకు, తండ్రి రెండో పెళ్లి చేసుకుంటానని చెప్పడంతో ఆవేశంలో కొడుకు ప్రకాష్ శనివారం రాత్రి తండ్రిని గొడ్డలితో తలపై కొట్టడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం ఉదయం లింగంపేట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## కాలువ పనులను పరిశీలించిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి

**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి మే 25** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని మత్తడి కాలువ పనులను ఆదివారం కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పరిశీలించారు. వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని జేసీబీతో తొలగిస్తున్నారు. %మీూా% అక్కడికి వెళ్లి జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం నీటిపారుదల శాఖ అధికారులకు ఆయన పలు సలహాలు సూచనలు అందజేశారు.

## మాదిగ సేవ సమితి అధ్యక్షుడిగా గంగని శ్రీనివాసును ఎన్నుకోవడం జరిగింది



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 25:** కామారెడ్డిమాదిగ సేవ సమితి అధ్యక్షుడు గంగని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో సేవా కార్యక్రమాలు పైన చర్చ నిర్వహించి ఏ విధంగా అయితే ముందుకు వెళ్దామని ఆలోచనతో ఆపదలో ఉన్నటువంటి వారికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయంగా కొంతో గొప్ప ఆర్థికంగా అందరూ సహాయం చేయాలని ఈ యొక్క సమావేశంలో నిర్ణయించడం జరిగినది ఏదైతే స్థాపించిన వాట్సాప్ గ్రూప్ లో ఉన్నటువంటి ఎనిమిది వందల మంది మంచి మనసుతో తోచినంత డబ్బుని ఇచ్చినచో బాధితులకు మనం ఆదుకున్న వాళ్ళం అవుతామని శ్రీనివాస్ కోరారు వివిధ గ్రామాల నుండి విచ్చేసిన కమిటీ సభ్యులు కామారెడ్డి ఆర్ ఎం బీ గెస్ట్ హౌస్ లో మార్పల్లి అరుణ్ గర్గుల్ చిట్టాపురం శంకర్ చిట్టాపురం గంగాధర్ కన్నాపూర్ దేమే రాజలింగం దప్పు రాజనర్సు శగా నవీన్ కర్రోల్ల సతీష్ నరసన్నపల్లి ఏలూరి బాలయ్య ఏలూరి రాజశేఖర్ బావనిపేట్ గంగని రాజేందర్ మార్కల్ సిందం మధుకర్ సింగరాయి పల్లె శివోల్లో శ్రీకాంత్ రామేశ్వర్ పల్లె తెడ్డు బాలరాజు కొత్తపల్లి సాయిలు తెడ్డు రవి కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది కమిటీ సభ్యులు అందరూ కలసి గంగని శ్రీనివాస్ ఫౌండర్ అధ్యక్షులు గారికి సన్మానం చేయడం జరిగింది.



## పర్యావరంపై అవగాహన

**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి:** ప్రపంచం పర్యావరణ పై అవగాహనా దినోత్సవకార్యక్రమలలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ లో ని నిజామాబాదు రైల్వే స్టేషన్ లో వైద్యధికారిని దీప ఆధ్వర్యంలో 4 వ రోజు కార్యక్రమం లో భాగంగా ప్లాస్టిక్ వస్తువుల వినియోగం పర్యావరణము పై వాటి దుష్ప్రభావం మీద ప్రయాణికుల కు అవగాహన కల్పించారు, ప్లాస్టిక్ సీసా లలో నీరు వినియోగించటం తద్వారా వచ్చు ఆరోగ్య సమస్యలపై రైల్వే వైద్యది కారిని దీప ప్రయాణికులకు అవగాహనా కల్పించారు. ప్రయాణికులు తమ వెంట ప్లాస్టిక్ రహిత మంచినీటి సీసాలు తీసుకుపోవాలి అని సూచించారు, హెల్త్ ఇన్స్పెక్టర్ శ్రీ ప్రేమ సాగర్ మాట్లాడుతూ ప్రయాణికులు ప్లాట్ఫారం పై వున్న చెత్త కుండీలను వ్యర్థ పదార్ధములు వేయుటకు ఉపయోగి %శీ%చాలని సూచించారు. అనంతరం అవగాహనా నిమిత్తమ్ ప్రయాణికులకు స్టీల్ వాటర్ బాటిల్స్ ను ఉచితం గా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారి దీప, స్టేషన్ మేనేజర్ సదా శివుడు, కమర్షియల్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ చంద్ర శేఖర్ , రైల్వే రక్షక దళ సిబంది తదితరులు పాల్గొన్నారు.

## ఇండో, బంగ్లా త్రిపుర రాష్ట్ర సరిహద్దుల వద్ద ఉన్న సరిహద్దు ప్రాంత భారత సైనికులను కలిసిన బిజెపి రాష్ట్ర మాజీ కార్యదర్శి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 25.** భారత సైనికులను కలవడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి, మేడ్చల్ ఇంచార్జ్ మురలీధర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు అన్నారు. భారత్ దేశం,బంగ్లాదేశ్ మధ్య సరిహద్దు వద్ద ఇండో,బంగ్లా త్రిపుర రాష్ట్ర ల వద్ద ఉన్న సరిహద్దు ప్రాంతం కు వెళ్లి మన భారత సైనికుల ను కలిసి వారి సైనిక ప్రదర్శనలు తిలకించడం జరిగింది. ఈ సందర్భంగా వారి ధైర్య సాహసాలు వారు దేశ రక్షణ కోసం సరిహద్దు వద్ద కంటికి రెప్పలా మనదేశాన్ని కాపాడుకుంటూ ఉన్నారన్నారు. ఈ సందర్భంగా వారికి స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషంగా ఉందనీ,భారత ప్రజలమైన మేమంతా మీ వెంటే ఉంటామని తెలియజేయడం జరిగిందన్నారు. సరిహద్దు ప్రాంతానికి వెళ్లి అక్కడ మన సైనికులను మనకోసం కష్టపడుతున్న వారిని చూసి గర్వంగా ఉందనీ, నా జీవితంలో వారిని ప్రత్యక్షంగా కలువడం వారికి శుభాకాంక్షలు తెలియజేసినందుకు నాకు చాలా సంతోషం కలిగింది, ఇది నాకు నా జీవితంలో ప్రత్యేక మైన రోజు గా భావిస్తున్నాను అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# మహిళల సిందూరం తుడిస్తే ఏం జరుగుతుందో చూపించాం

### ఆపరేషన్ సిందూర్ విజయవంతం నేపథ్యంలో పట్టణంలో బీజేపీ ర్యాలీ
### దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమన్నా మాజీ మంత్రి, జిల్లా అధ్యక్షులు



**ఎల్లారెడ్డి మే 25 (ప్రజా జ్యోతి)** జమ్మూ కాశ్మీర్ పహాల్గం పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడిలో హతమైన భారత పౌరుల మహిళల సింధూరం తుడిపిస్తే ఏం జరుగుతుందో చూపించమని మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు, బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం రాజులు అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి పట్టణంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆర్మీ జవానులకు మద్దతుగా అంబేద్కర్ చౌరస్తా నుంచి బస్టాండ్ మీదుగా గాంధీ చౌక్ వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. పాకిస్తాన్ ఉగ్రవాద ముఖాలపై భారత సైన్యం విరోచితంగా పోరాడుతూ ఆపరేషన్ సింధూరం విజయవంతం చేసిన సందర్భంగా నిర్వహించమన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు మాట్లాడుతూ, జాతీయ జెండాను చూడగానే ప్రతి ఒక్కరిలో దేశభక్తి, ఉద్వేగం ఉప్పొంగుతాయని అన్నారు. మహిళల సిందూరం తుడిస్తే ఏం జరుగుతుందో ఆపరేషన్ సిందూర్ నిరూపించిందని ఉగ్రవాదులు ఈ దేశం వైపు కన్నెత్తి చూడకుండా ప్రధాని నరేంద్ర మోడీ గట్టిగా జవాబిచ్చాంమన్నారు. మన సైనిక దళాల పరాక్రమాన్ని దేశ ప్రజలంతా చూశారు. శత్రు భూభాగంలోకి వెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాం అని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా అంతం చేయాలన్నదే ప్రధాని మోదీ సంకల్పమని, భారత్‌పై దాడి చేస్తే అదే వారికి చివరి రోజవుతుందని మాజీ మంత్రి హెచ్చరించారు. దేశానికి సరైన సమయంలో మోదీ సరైన నాయకుడిగా నిలిచారని ప్రశంసించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం రాజులు మాట్లాడుతూ..దేశాన్ని పాలించుకోలేక భారత్ లో కల్లోలం సృష్టిస్తున్నారన్నారు. భారత్‌లో జరిగిన ఉగ్రదాడులన్నింటి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని ఆరోపించారు. వారి దేశాన్ని వారు పాలించుకోలేక, అభివృద్ధి చెందుతున్న భారత్‌లో కల్లోలం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. దేశ విభజన జరిగినప్పటి నుంచి మనపై అనేక దాడులు జరిగాయని మన అభివృద్ధిని చూసి పాకిస్థాన్ అసూయతో రగిలిపోతోందని అన్నారు. ఇలాంటి కీలక సమయంలో ప్రధాని మోదీకి అండగా నిలిచారన్నారు. దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని, ఇది కొత్త భారతం అని పాకిస్థాన్ గ్రహించాలని స్పష్టం చేశారు. ఉద్యమంలో పాల్గొన్న ఆర్మీ, నేవి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమంలో పాల్గొని తిరిగి ఇంటికి వచ్చిన ఆర్మీ జవాన్ శివకు బిజెపి నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు, అసెంబ్లీ ఇన్చార్జ్ భాణల లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్షులు నీలం రాజులు, డాక్టర్, మర్రి రామి రెడ్డి, మర్రి బాలకిషన్, బత్తిని దేవేందర్, బాబు రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ రవీందర్ రావు, గంగారెడ్డి,సాయిలు, మహిళా మోర్చ అధ్యక్షురాలు హారిక, సుజాత, అసెంబ్లీ ఇంచార్జ్ లింగారావు, వివిధ మండలాల అధ్యక్షులు ఎల్లారెడ్డి ఇంచార్జ్ రాజ్ మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రాజేష్, మండల అధ్యక్షులు నర్సింలు, లింగంపేట్ మండల అధ్యక్షులు క్రాంతి, జనరల్ సెక్రెటరీ నరేష్, బీజేవైయం పట్టణ అధ్యక్షులు శంకర్,మాజీ పట్టణ అధ్యక్షులు సతీష్, సీనియర్ నాయకులు నక్క గంగాధర్, బాలరాజ్, ప్యాలాల రాములు, పోచయ్య రమేష్ ,గజానంద్, సాయిరెడ్డి,గణేష్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



## ఇస్రోజీవాడి గ్రామంలో ఘనంగా ఎల్లమ్మ పండుగ

**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి మే 25** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో ఆదివారం ఎల్లమ్మ పండుగను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, బోనాలు సమర్పించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ పద్మారెడ్డి, క్యాషియర్ మల్లేశ్, కమిటీ సభ్యులు శంకర్, సాయిలు, సుదర్శన్, కొత్త రాజు, మాజీ సర్పంచ్ బాలమల్లు, నాయకులు సిద్ధం స్వామి, కడారి మల్లేశ్, మొగుళ్ల సాయాగౌడ్, ప్రణీత్, శ్యామల, బాపు రాజు, సిద్ధం లింగం తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని గొడ్డలితో నరికి చంపిన తనయుడు



**నాగిరెడ్డిపేట్ (లింగంపేట్), మే25(ప్రజాజ్యోతి):** తన తల్లిని కాదని మరో పెళ్లి చేసుకోవడానికి సిద్ధమైన తండ్రిని కుమారుడు అతి కిరాతంగా గొడ్డలితో నరికి దారుణంగా హత్య చేశాడు. ఈ సంఘటన లింగంపేట్ మండలంలోని అయ్యపల్లి తండాలో శనివారం రాత్రి చోటు చేసుకుంది.పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అయ్యపల్లి తండాకు చెందిన దేవసోత్ ఫకీరాకు(46)కు పంగీ అనే మహిళతో 25 ఏళ్ల క్రితం వివాహం అయింది. వీరికి కుమారుడు ప్రకాశ్ నాయక్ ,కూతురు ఉన్నారు.కూతురికి పెళ్లి చేశారు.ఫకీరా పర్మల్ల తండాకు చెందిన ఓ మహిళను రెండో పెళ్లి చేసుకోవాలని అనుకున్నాడు.అయితే దీనికి కుమారుడు వ్యతిరేకించాడు.పెళ్లీడుకు వచ్చిన కుమారుడు ఉండగా,రెండో పెళ్లి ఎందుకుని ఇంట్లో కొద్ది రోజులుగా గొడవలు జరుగుతున్నాయి.ఈ క్రమంలో పలుమార్లు గ్రామస్థులతో పంచాయితీలు సైతం జరిగాయి,గ్రామస్థులు,బంధువులు సర్ది చెప్పారు.అయితే శనివారం రాత్రి సైతం తండ్రి కొడుకులు మరోసారి గొడవ పడ్డారు.ఈ క్రమంలో ఇటీవల కొత్తగా నిర్మించిన ఇంటిని గ్యాస్ సిలిండర్‌కు నిప్పు అంటించి పేల్చేస్తా అని ఫకీరా అన్నాడు. దీంతో ఆవేశానికి గురైన ఆయన కొడుకు ప్రకాశ్ గొడ్డలితో తండ్రిని నరికాడు.దింతో తీవ్రంగా గాయపడ్డ ఫకీరా అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ప్రొహిబిషన్ ఎస్సై రాఘవేంద్ర తెలిపారు.



## శ్రీ లక్ష్మీ గణపతి (కొత్త బస్టాండ్) ఆలయ అభివృద్ధి కమిటీ ఏర్పాటు

**కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ మే 25.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద గల శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ అభివృద్ధి కమిటీని ఆదివారం ఉదయం 11 గంటలకు కమిటీనీ ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ ధర్మకర్త రాజన్న గారి లక్ష్మీ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుడి అభివృద్ధి తో పాటు గుడికి వచ్చే భక్తులకు పలు సౌకర్యాలు కల్పించేందుకు ఈ కమిటీ పని చేస్తుందని అన్నారు. ఈ కమిటీలో ఆమెతోపాటు రాజన్న గారి శ్రీకాంత్, ఆబోతుల పద్మ, సోమ దత్త చాటో ఉపాధ్యాయ, రాజన్న గారి వరాలు, రాజన్న గారి వెంకటేష్, జక్కుల వనిత, మగ్గిడి శ్రీనివాస్, తోకల రమ, డాకూరి మోహన్, కనకంటి హరీష్ ( చిన్న ) , జొన్నల వేణు, విట్టల్ ముదిరాజ్ ( ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు ) నరసవ్వ, రాజన్న గారి అండాలు, కే ఉష, ఎం రమేష్, ఎం శ్రీనివాస్, మణి ప్రసాద్, సంతోష్ శర్మ, పోత గోని నారాగౌడ్, రాచర్ల నవీన్ కుమార్ చాట్ల వేణుగోపాల్, లక్ష్మీకాంత్ తదితరులతో కమిటీనీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.




## మీసేవ కేంద్రాలకు "పరీక్షా" కాలం

### మీసేవ కేంద్రాల ప్రస్తావన లేకున్నా మూసి ఉంచాలని నోటీసులు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 25.** మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలని పోలీసు శాఖ జిరాక్స్ కేంద్రాల నిర్వాహకులకు నోటీ సులు జారీచేసింది. పరీక్షల్లో మాస్ కాపీయింగ్ నివారణకు మైక్రో జిరాక్సు తీయకుండా చర్యలు తీసుకోవడం సహజమే. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ గతంలో ఎన్నడూలేని విధంగా ఈ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతున్న సమయంలో మీ సేవ కేంద్రా లను సైతం మూసి ఉంచాలని పోలీసులు నోటీసులు జారీచేశారు. నోటీసులో మీ సేవ కేంద్రాల ప్రస్తావన లేనప్పటికీ నోటీసులు జారీ చేశారు. దీంతో మండలంలో ఈ నెల 22 నుంచి మీ సేవ కేంద్రాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు మూసి ఉంచుతున్నారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు మొదలు కొని సుమారు 350కి పైగా పౌర సేవలు అందించే మీ సేవ కేంద్రాలను మూసి ఉంచడం వల్ల ప్రజలు, దరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నారు. పూర్తి అయినా సర్టిఫికెట్లు ప్రింట్ అవుట్ ఇవ్వలేక సతమతమవుతున్నారు. అసలే విద్యార్థులు ధ్రువీకరణ పత్రాలు పొందేకాలం కావడంతో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. అదే జరిగితే ఈ నెల 28 వరకు మీ సేవలు మూసి ఉంచాల్సి వస్తుందని నిర్వాహకులు వాపోతున్నారు. ఉన్నతా ధికారులు స్పందించి జిరాక్స్ మిషన్స్ లేని మీ సేవ కేంద్రాలకు మిన హాయింపు ఇవ్వాలని మీ సేవ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు సునిల్, తెలంగాణ మీ సేవ ఆపరేటర్ అసోసియేషన్ అధ్యకుడు బలవంతరావ్, ఉపాధ్యక్షుడు దేవరగట్టు రాజేశ్వర్ , మీసేవ నిర్వాహకులు కోరుతున్నారు.

## రైతులకు సబ్సిడీపై జీలుగు విత్తనాలు

### మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్



**నాగిరెడ్డిపేట్,మే25(ప్రజాజ్యోతి):** వానకాలం పంటలకు పచ్చిరొట్టేగా ఉపయోగించే జీలుగు విత్తనాలను 50 శాతం సబ్సిడీతో రైతులకు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండలంలోని మాల్తుమ్మెద,తాండూర్ సొసైటీలో కలిపి 200 బస్తాలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలి ఆయన సూచించారు.పచ్చిరొట్టే ఎరువుగా జీలుగు విత్తనాలు ఉపయోగించడం ద్వారా భూమి సారవంతమవుతుందని, భూమికి నత్రజని ఇతర పోషకాలను అందిస్తాయాన్ని తద్వారా పంట దిగుబడిని కూడా పెంచుతాయి కాబట్టి జీలుగు విత్తనాలు వాడడం ద్వారా భూమి యొక్క ఆరోగ్యం మెరుగుపడి , రసాయనిక ఎరువుల అవసరాన్ని తగ్గిస్తాయి అని తెలిపారు. ఇట్టి జీలుగ విత్తనాలు కావలసిన రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ ప్రతితో మండల వ్యవసాయధికారి కార్యాలయంలో సంప్రదించగలరని పేర్కొన్నారు. ఒక బస్తా (30కిలోల) జీలుగ విత్తనాలు రూ 2137.50 ఉంటుందన్నారు. దీనిని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఆర్యక్షత్రియ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

## ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో .. పడిగేలా రాజేశ్వరరావు





**రామారెడ్డి మే 25 (ప్రజా జ్యోతి)** ఉన్నత స్థాయికి ఎదిగి, సమాజానికి సేవ చేయాలని ఆదివారం చత్రపతి టీచర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాల కార్యక్రమాన్ని పట్టణ కేంద్రంలో నిర్వహించగా ముఖ్య అతిథులు జిల్లా ఆర్య క్షత్రియ సంఘం ప్రధాన కార్యదర్శి వజీర్ శివాజీ రావు, మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, టీఎస్పీఎస్సీ మాజీ మెంబర్ సుమిత్రఆనంద్ మాట్లాడుతూ...! ఆర్యక్షత్రియ విద్యార్థులకు చదువులో రాణించే వారికి ఎలాంటి సహాయ సహకారాలనైన అందించడానికి ప్రతినిధులము సిద్ధంగా ఉన్నామని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి సమాజంలో గుర్తింపు పొందాలని అన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు సన్మాన కార్యక్రమం చేపట్టిన చత్రపతి టీచర్ సొసైటీ సభ్యులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలను ఇంకా చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇంజనీరింగ్, ఇంటర్,పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఇటీవల ఉద్యోగాలు టీచరు పోలీస్ గ్రూప్ 4 సాధించిన అభ్యర్థులను సన్మానించారు ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు హన్మాంతోల్లా బాలకిషన్ రావు రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మనోహర్రావు, కౌన్సిలర్ కృష్ణాజీ రావు, ప్రతినిధులు ఆనందరావు, శ్రీకాంత్ రావు ,ఆర్కే కళాశాలల కరస్పాండెంట్ జైపాల్ రెడ్డి, ఎస్ ఆర్ కె ప్రిన్సిపాల్ దత్తాద్రి, గరిడే రవీందర్ చత్రపతి టీచర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి దంతపల్లి రమేష్ చత్రపతి టీచర్ సొసైటీ సభ్యులు రాజశేఖర్, కృష్ణారావు, కృష్ణాకర్, శంకర్రావు, కృష్ణమూర్తి, శ్రీధర్ రావు, కమలాకర్, అశోక్, మధు,రవి, సుధాకర్, నవీన్, బలవంత రావు పాల్గొన్నారు.



## రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడి ఎన్నిక

**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి మే 25** రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నాగం సురేందర్ను 24 మండలాల అధ్యక్ష, కార్యదర్శులు కలిసి ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్, సభ్యులు పాల్గొన్నారు



## జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షునికి సన్మానం

**ఎల్లారెడ్డి మే- 25(ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎల్లారెడ్డి మండలం దేవునిపల్లి గ్రామానికి చెందిన నాగం సురేందర్ ఏకగ్రీవంగా ఎన్నికైన అయినందున ఆదివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అదిమూలం సతీష్ కుమార్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా రేషన్ డీలర్ల సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి నాగం సురేందర్ అని కొనియాడారు. అలాగే ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సురేందర్ అన్న ఆశిష్యులతో రెండవసారి జిల్లా అధ్యక్ష పదవి చేపట్టారని అందుకు మాజీ ఎమ్మెల్యే సురేందర్ అన్న కు రుణపడి ఉంటానని సతీష్ కుమార్ తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సొసైటీ అధ్యక్షులు నర్సింలు, మాజీ కౌన్సిలర్ ఎరుకల సాయిలు, శ్రవణ్, ఇమ్రాన్, దయాకర్, గోపాల్, అరవింద్ గౌడ్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే 25.** ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ హైదరాబాద్ లో జరిగిన ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం ఈ సమావేశానికి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మీనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను జూన్ 2వ తారీకు లోపు ప్రకటించాలని డిమాండ్ చేయడం జరిగింది ఇట్టి సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సమా కిరణ్ రెడ్డి బీజేపీ వెంకట్ రెడ్డి జనరల్ సెక్రటరీ పల్లి వినయ్ మరియు బాన్స్ వాడ మళి దశ ఉద్యమకారులు ఉడుత గంగాధర్ గుప్త, గంజివార్ చందు, డి భాస్కర్ గౌడ్, కృష్ణ, దత్తు (రాజు ), పవన్, సాయికుమార్, గంగారాం, నగేష్ పాల్గొని ఉద్యమకారుల సమస్యపై చర్చించడం జరిగింది.



## ఈసెట్ ఫలితాలలో ఉత్తమ మెరిట్ విద్యార్థి

**రామారెడ్డి, మే 25 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రం రంగంపేట గ్రామానికి చెందిన హరి ప్రియ ఠాగూర్ ఇంజనీరింగ్ సెకండ్ ఇయర్ లో ఉచిత సీటు సంపాదించారు. వెయ్యిలోపు రాష్ట్ర ర్యాంకు ఉన్నవారికి మూడు లక్షల నుండి నాలుగు లక్షల వరకు ప్రభుత్వం చెల్లిస్తుంది. ప్రైవేట్ కాలేజ్ అయినా గవర్నమెంట్ కాలేజ్ అయినా ఉచిత సీటు సంపాదించిన హరి ప్రియకు తల్లిదండ్రులు, గ్రామస్తులు ప్రశంసల హర్షం కురిపించారు.




## ఏఎస్ఐ నుంచి ఎస్ఐగా పదోన్నతి పొందిన ఉమేష్‌కు సన్మానం

**నాగిరెడ్డిపేట్,మే25(ప్రజాజ్యోతి):** ఏఎస్ఐ నుంచి ఎస్ఐగా పదోన్నతి పొందిన ఉమేష్ కి నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ నాయకులు సన్మానం చేశారు.ఈ సందర్బంగా నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా విధులు నిర్వహించిన ఉమేష్ ఇటీవల ఎస్ఐగా పదోన్నతి పొందడంతో ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో మండల కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్ గౌడ్.రామచంద్ర రెడ్డి,విఠల్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి,సుధాకర్ పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పిటిసి

**రామారెడ్డి, మే 25 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని స్కూల్ తండా గ్రామంలో సలావత్ తిరుపతి కాంగ్రెస్ యూత్ నాయకులు తమ్ముడుపెల్లి శుభ సందర్భంగా మాజీ జెడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి రామారెడ్డి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రెడ్డి నాయక్, జనరల్ సెక్రెటరీ విట్టల్ నాయక్, జిల్లా నాయకులు మాజీ ఎంపిటిసి చందర్ నాయక్, మండల ఎస్టీ సెల్ భోజు నాయక్,మండల యూత్ దయానంద్,గ్రామ అధ్యక్షులు అరవింద నాయక్, రాజు నాయక్, కుమ్మరి శంకర్, మాజీ ఉపసర్పంచ్ లచ్చిరాం నాయక్, శుభ సందర్భంగా పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రామారెడ్డి,మే 25 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ ఉన్నత పాఠశాలలో 1997- 98 పదవ తరగతి విద్యార్థులు ఘనంగా ఒకచోట ఒకటిగా మనోభావాలను పంచుకుంటూ భవిష్యత్తులో కష్టసుఖాలను పంచుకుంటూ ఆత్మీయంగా ఘనంగా విద్యను బోధించిన ఉపాధ్యాయులను సన్మానించి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



# విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 25.** కామారెడ్డి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు ఆదివారం జిల్లా కేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా మున్నూరు కాపు అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ రావు అధ్యక్షతన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా గాంధారి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. 10వ తరగతిలో 450 మార్కుల పైబడి వచ్చిన విద్యార్థులు, ఇంటర్లో 900 పై బడి వచ్చిన విద్యార్థులకు మున్నూరు కాపు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామారెడ్డి లోని వశిష్ట డిగ్రీ కళాశాలలో పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మున్నూరు కాపు మాజీ అధ్యక్షులు మామిడి అంజయ్య, గాంధారి మండల మున్నూరు కాపు మండల అధ్యక్షులు ఆకుల బాల కిషన్, కార్యదర్శి ఉప్పు సాయిలు, సలహాదారుడు ముదెళ్ళి సంగమేశ్వర్, పత్తి కృష్ణ ఆకుల సంజీవులు, కామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ వినియోగదారులు బకాయిలు చెల్లించుకోవాలి

## ఎల్లారెడ్డి విద్యుత్ ఇంచార్జి ఎడిఎ ప్రసాద్ రెడ్డి

**ఎల్లారెడ్డి, మే 25,(ప్రజా జ్యోతి)** విద్యుత్ వినియోగదారుల బకాయి బిల్లుల వసూళ్ల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు , ఎల్లారెడ్డి విద్యుత్ ఇంచార్జి ఎ డి ఎ ప్రసాద్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని గృహ , గృహేతర , వాణిజ్య విద్యుత్ వినియోగదారుల బకాయి బిల్లుల లిస్ట్ పట్టుకుని, ఆదివారం విద్యుత్ ఎ డి ఎ, సిబ్బందితో కలిసి, విద్యుత్ బకాయి బిల్లులను వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అన్ని రంగాల విద్యుత్ వినియోగదారులు బిల్లులను ఎప్పటి కప్పుడు చెల్లిస్తూ ... బకాయిలు లేకుండా చూసుకోవాలన్నారు. విద్యుత్ బిల్లుల బకాయిలు సకాలంలో చెల్లించి, విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు. గృహ, గృహేతర, వాణిజ్య విద్యుత్ వినియోగదారులకు, అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించడానికి, వ్యవసాయ రంగానికి సైతం నాణ్యమైన విద్యుత్ ను అందించే విధంగా విద్యుత్ సిబ్బంది సిద్ధంగా ఉంటారని తెలిపారు. వినియోగదారులు విద్యుత్ బకాయిలు లేకుండా బిల్లులు చెల్లించి, విద్యుత్ శాఖ అభివృద్ధికి సహకరించాలని, ఇంచార్జి ఎడిఎ కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఇంచార్జి విద్యుత్ ఎ డి ఎ ప్రసాద్ రెడ్డి, లైన్ మెన్ బాలకిషన్ గౌడ్, బిల్ కలెక్టర్ కిషోర్, తదితరులు ఉన్నారు.

# మిల్లా మాగీ ఆరోపణలపై విచారణ జరపాలి?

## జె.జె.సి.పి. బాబూ రావు రీసెర్చ్ స్కాలర్

**రామారెడ్డి, మే 25 (ప్రజా జ్యోతి)** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ 2025 పోటీలపై నిరసనలతో పాటు అంతే తీవ్రంగా విమర్శలు వెలువెత్తుతూనే ఉన్నాయి. మొత్తంగా 'అందాల పోటీలను రద్దు చేయాలి' అని అంటూ మహిళా సంఘాలు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆందోళనలు నిర్వహించారు. నిరసనలు తెలియజేయకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా పోలీసులు ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ నాయకురాలు వి.సంధ్యని ఏకంగా గృహ నిర్బంధానికి గురిచేసి అనేక మంది మహిళా సంఘాల నాయకురాలను మరియు కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేసి ప్రజాందోళనల మేరకు విడుదల చేశారు. ఎన్నికల్లో మహిళలకి తాయిలాలు ప్రకటించి వారి ఓట్లతోనే గద్దెనెక్కి అంతిమంగా వారి పైననే నిర్బంధం కొనసాగించడం నిర్బంధ పాలనకు నిదర్శనంగా నిలుస్తుంది అని చెప్పవచ్చు.

### రాష్ట్రంలో ఎన్నో సమస్యలు తిష్ట..!

పరచుకుని ఉండగా ప్రభుత్వం వాటిని విస్మరించి నిర్బంధాన్ని ప్రయోగించి మొండి పట్టుదలతో అందాల పోటీలను నిర్వహిస్తూనే ఉంది. కాని ఈ అందాల పోటీల నిర్వహణ వలన పేద మరియు మధ్య తరగతి ప్రజలకు ఒరిగేది ఏమి లేదు. మార్కెట్ ప్రపంచంలో కార్పొరేట్ల మరియుసామ్రాజ్యవాదుల ప్రయోజనాల కోసమే అందాల పోటీలను నిర్వహిస్తున్నారు అని అనడంలో ఏమాత్రం అతిశయం లేదు అని చాలా స్పష్టంగా చెప్పవచ్చు. ఇది ఇలా ఉండగా గత వారం కిందట ఐకానిక్ రామప్ప ఆలయాన్ని సందర్శించిన సమయంలో స్థానిక మహిళలు అందాల పోటీదారుల పాదాలను కడిగించడంపై అనేకంగా విమర్శలు వెల్లువెత్తాయి. ప్రపంచ సుందరి కిరీటాన్ని సాకారం చేసుకోవాలనే లక్ష్యంతో మే 7 నాడు హైదరాబాద్ చేరుకున్న 24 ఏళ్ల మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ ఇటీవల ఆ అందాల పోటీల నుంచి మధ్యలోనేనిష్క్రమించడం ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది అని చెప్పవచ్చు. ఈ రకంగా 72 ఏండ్ల ప్రపంచ సుందరి పోటీల్లో ఇంగ్లండ్ నుంచి ఓ పోటీదారు అర్ధాంతరంగా పోటీ మధ్యలోనే వైదొలగడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

### మిల్లా మాగీ అందాల పోటీలలో తాను...!

ఎదుర్కొన్నఅవమానాలను బ్రిటీష్ మీడియాతో తీవ్రమైన మనోవేదనతో వ్యక్తీకరించడాన్ని సైతం చాలా స్పష్టంగా గమనించవచ్చు. 'మిస్ వరల్డ్ పోటీలు విలువలతో కూడి ఉంటాయి అని నేను భావించాను. సమాజంలో మార్పు కోసం ముఖ్యంగా భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలిచి ప్రపంచ కిరీటం సాధించాలన్న ఆశతో నేను ఈ పోటీల్లో పాల్గొనడానికి



వెళ్ళాను. కాని ఊహించని అనుభవాలు ఎదురయ్యాయి. ఏదో ఆటబొమ్మలా కూర్చోవాల్సి వచ్చింది. అక్కడ కొనసాగడానికి నా నైతికత ఒప్పుకోలేదు. ఏదో వినోదం పండించడానికే వచ్చినట్టు నిర్వాహకులు నన్ను చూశారు. ధన్యవాదాల పేరుతో ధనవంతులైన కొందరు మధ్య వయసు మగవారిని ఎంటర్‌టైన్ చేయమని నాకు చెప్పారు. మగ స్పాన్సర్ల ముందు నన్ను నడిపించారు. నాకు అది చాలా తప్పు అనిపించింది. ధనవంతులను అలరించేందుకు నేను ఇక్కడికి రాలేదు అని నాకు అనిపించింది. నేను ఏ అంశంపై సేవా కార్యక్రమాల గురించి ప్రచారం చేస్తున్నానో దాని గురించి మాట్లాడాలి అని అనుకున్నప్పుడల్లా అక్కడున్న మగవారు సంబంధ లేని విషయాల గురించి నాతో మాట్లాడుతూ తీవ్ర ఇబ్బందులకు గురిచేసేవారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఈవినింగ్ గౌనులు ధరించి విపరీతమైన మేకప్ వేసుకొని ఉండాలి. ఇంకా ఇలాంటి అనేక చేదు అనుభవాలు నేను చెప్పుకోలేని తీవ్ర ఇబ్బందులకుగురిచేశాయి. మొత్తంగా నిర్వాహకుల తీరుతో 'నేనేమైనా వేశ్యనా' ఏంటి? అనే భావన నాలో కలిగింది. అంతిమంగా నేను ఒక వేశ్య అనుకునే స్థాయికి నన్ను దిగజారేలా చేశారు. నిర్వాహకులు నా పట్ల వ్యవహరించిన తీరు ఎంతో దారుణంగా ఉండేది. అది నాకు అస్సలు నచ్చలేదు. ఈ అనైతిక వ్యవహారాలు నచ్చకపోవడం వల్లే నేను అందాల పోటీల నుంచి వైదొలగాలి అని నిర్ణయించుకున్నాను. నిర్వాహకుల వ్యవహారాలతో కొన్ని రోజుల పాటు నాకు నిద్ర కూడా పట్టలేదు. పోటీల నుంచివైదొలుగబోతున్నట్టు ముందుగానే అమ్మకు చెప్పాను. ఇంగ్లండ్ చేరుకోగానే అమ్మను పట్టుకొని ఏడ్చేశాను. నన్ను మరియు ఇతర పోటీదారులను వారు అంగడి సరుకుగా చూశారు. నా బాధలను అమ్మతో చెప్పుకొన్నాను' అని మిల్లా మాగీ బ్రిటిష్ టాబ్లాయిడ్ 'ది సన్' కి ఇచ్చిన ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేయడం నేడు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి.

### మిస్ ఇంగ్లండ్ కిరీటాన్ని సాధించిన..!

మిల్లా మాగీని ఇలా పురుషాధిక్యత సవాల్ విసు–రుతుంటే ఇక సామాన్య మహిళల పరిస్థితులు మరెంత తీవ్రంగా ఉండగలవో ఊహించవచ్చు. అయితే 'మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ చేసిన ఆరోపణలు నిరాధారమైనవి. యు.కె పత్రికా కథనాలు వాస్తవ దూరం. అవి మిస్ వరల్డ్ సంస్థ ప్రతిష్ఠను దిగజార్చేలా ఉన్నాయి. భారత్‌లో పోటీ జరుగుతున్న సమయంలో మిల్లా మాగీ చాలా సంతోషంగా ఉన్నారు. వాటికి సంబంధించిన వీడియోలు కూడా విడుదల చేశాం. తన తల్లి ఆరోగ్యం క్షీణించిందని మిల్లా మాగీ చెప్పడంతోనే పోటీల నుంచి వైదొలగడానికి ఆమెకు అనుమతినిచ్చాం' అని మరోవైపు మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సీఈవో, చైర్‌పర్సన్ జూలీ మోర్లే పేర్కొనడం గమనార్హం. అయితే మిల్లా మాగీ ఆరోపణలపై జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా విచారణను జరిపిస్తే పూర్తిస్తాయి వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆ రకంగా సంబంధిత బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది.

### అందాల ఆరబోతల ద్వారా...!

అంతర్జాతీయ కంపెనీల నుంచి తెలంగాణకు పెట్టుబడులను తీసుకురావాలి అనే ప్రభుత్వ విపరీతబుద్ధిని ప్రజానీకం తీవ్రంగా ప్రతిఘటిస్తూనే ఉన్నారు. 'ప్రపంచ సుందరి పోటీలకు కాలం చెల్లింది. ప్రపంచాన్ని మార్చడానికి నీ గొంతు విప్పడం ముందు ఆ కిరీటాలు, సాషేలు ఎందుకూ పనికిరావు' అని మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ పేర్కొనడం గమనార్హం. మిల్లా మాగీ ఆరోపణలతో మొత్తంగా అందాల పోటీల అస్తిత్వం ప్రమాదంలో పడినది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. 'మిస్ వరల్డ్' పోటీల నిర్వహణ డొల్లతనాన్న మిల్లా మాగీ వెలుగులోకి తీసుకువచ్చి సాటి మహిళలకు కనువిప్పు కలిగించారు అని చాలా స్పష్టంగా చెప్పవచ్చు. ఏది ఏమైననూ అందాల పోటీల ముసుగులో కొనసాగుతున్న అనైతికతను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాల్సిన అవసరం తప్పకుండా ఉంది. అంతేకాకుండా అందాల పోటీలను సమూలంగా నిషేధించే దిశగా ప్రజలు ఉద్యమించాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది.



# ఆర్మీ జవాన్‌కు సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

**ఎల్లారెడ్డి మే-25 (ప్రజా జ్యోతి)** తమ కుటుంబ సభ్యులను, సన్నిహితులను వదిలి...దేశ రక్షణ కోసం అహర్నిశలు పనిచేసస్తూ.. సిక్కిం చైనా సరిహద్దుల్లో విజయవంతంగా ముగించుకొని స్వగ్రామానికి చేరుకున్న ఎల్లారెడ్డి మండలం సోమర్ పేట్ గ్రామానికి చెందిన భారత ఆర్మీ జవాన్ క్యాశ దేవేందర్ ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా శాలులతో సన్మానించారు. దేశ రక్షణ కోసం.. తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న ఇలాంటి దేశ సైనికులకు నా చేతుల మీదుగా చిన్న చిరు సత్కారం చేయడం.. ఎనలేని సంతోషాన్ని ఇచ్చింది.. ఇలాంటి దేశ సైనికులకు ఎప్పటికీ రుణపడి ఉంటామని.. భవిష్యత్తులో వారు ఇలాంటి సింధూర విజయాలు సాధించాలని.. పాకిస్తాన్ వంటి శత్రు దేశాలకు, భారత్ వైపు కన్నెత్తి చూసే ఉగ్ర మూకల భరతం పట్టాలని.. నా దేశం వైపు కన్నెత్తి చూస్తేనే వణికేలా చేసి, భారత త్రివిధ దళాల సత్తా చూపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవులు, నాగం శ్రీనివాస్, సాయిబాబా ఆశమోల్ల, రామనంద్, తదితరులు పాల్గొన్నారు.

